ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 08.12.2024 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. పశ్చిమాసియా ప్రాంతంలో పరిస్తితికి సంబంధించి మన దేశానికి సమగ్రమైన వ్యూహం సిద్ధంగా ఉందని విదేశాంగ మంత్రి డాక్టర్ జై శంకర్ చెప్పారు.
2. సరిహద్దు భద్రత గురించి మన దేశంలో గతంలో లేని స్పష్టతను మోది ప్రభుత్వం తీసుకుని వచ్చిందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెప్పారు.
3. తెలంగాణా, కర్ణాటక శాసన సభ శీతాకాల సమావేశాలు రేపు ప్రారంభమౌతాయి.
4. బార్డర్ గవాస్కర్ ట్రోఫీ కోసం జరుగుతున్న టెస్ట్ సీరీస్ లో రెండో మ్యాచ్ లో ఆస్ట్రేలియా భారత్ ను 10 వికెట్ల తేడాతో ఓడించింది. పురుషుల Asia Cup Under-19 Cricket ఫైనల్లో Bangladesh భారత్ ను ఓడించి కప్పు గెలుచుకుంది.

**EVE. JAISHANKAR-MANAMA DIALOGUE:**

పశ్చిమాసియా ప్రాంతం భారత్కు ఆర్థికంగా వ్యూహాత్మకంగా ఉన్న ప్రయోజనాలకు కీలక ప్రాముఖ్యత కలిగిన ప్రాంతమని విదేశీ వ్యవహారాల మంత్రి డాక్టర్ ఎస్ జయశంకర్ చెప్పారు . పశ్చిమాసియాలో పరిస్థితికి సంబంధించి భారతకు ఒక సమగ్ర వ్యూహం ఉందని మనమ డైలాగ్ సదస్సులో ఆయన స్పష్టం చేశారు . డైలాగ్ ముగింపు ప్లీనరీ సదస్సులో మాట్లాడుతూ విదేశాంగ మంత్రి... భారత్ గల్ఫ్ సహకార సమితి ఇరాన్ , ఇరాక్ దేశాలతో వార్షికంగా 17 వేల కోట్ల నుంచి 18 వేల కోట్ల డాలర్ల వరకు వాణిజ్యం నిర్వహిస్తుందని మెడిటరేనియం దేశాలతో ఎనిమిది వందల నుంచి తొమ్మిది వందల కోట్ల డాలర్ల మేరకు వార్షిక మాణిక్యం ఉంటుందని ఆయన తెలియచేశారు. గల్ఫ్ ప్రాంతాల్లో కోటి మందికి పైగా భారతీయులు మెడిటరేనియం దేశాల్లో ఐదు లక్షల మంది భారతీయుల ఉండడంతో భారత పశ్చిమాసియా దేశాల మధ్య ఒక

ముఖ్యమైన మానవ వారధి ఉందని ద్వైపాక్షిక సంబంధాలతో ఆర్థిక పెరుగుదలకు వారు గణనీయంగా తోడ్పడుతున్నారని జయశంకర్ చెప్పారు , భారతులకు భవిష్య ఇంధన భద్రత ముఖ్యంగా గ్రీన్ హైడ్రోజన్ గ్రీన్ అమోనియా వంటి రంగాల్లో ఆ ప్రాంతం కీలక పాత్ర పోషిస్తుందని జయశంకర్ చెప్పారు. సంప్రదాయ ఇంధన వనరులతో పాటు ఎరువుల దిగుమతి విషయంలో భారత వ్యవసాయ రంగానికి ఆ ప్రాంతం కీలకమని సాంకేతిక పరిజ్ఞానం పెట్టుబడి సహకారంలో కూడా ముఖ్యమైన భాగస్వామి అని జయశంకర్ చెప్పారు . ప్రాంతీయ సముద్ర భద్రత వ్యూహాత్మక సముద్ర జలాల్లో భారత్ నౌక దళం ఉనికి అంతర్జాతీయ భద్రత చర్యల్లో భారత్ భాగస్వామ్యం విషయాల్లో కూడా పశ్చిమాసియా కీలకమని ఆయన చెప్పారు. భారత్ మిడిల్ ఈస్ట్ యూరప్ ఆర్థిక కార్రిడార్ను ఇటీవల శిఖరాగ్ర సదస్సులో ప్రకటించిన విషయం చెబుతూ ఆయన అనేక ఇతర పథకాలతో కలిసి అట్లాంటిక్ సముద్రం నుంచి పసిఫిక్ సముద్రం వరకు ఒక సమగ్ర కనెక్టివిటీ ఏర్పడుతుందని జయశంకర్ తెలియజేశారు. రానున్న సంవత్సరాల్లో భారత్ దాదాపు నాలుగు ట్రిలియన్ డాలర్ల అర్థ వ్యవస్థగా ఆవిర్భవించి ఈ దశాబ్దంలోని రెట్టింపు కావడంతో పశ్చిమాసియాతో సంబంధాలు మరింత కీలకమవుతాయి డాక్టర్ జయశంకర్ చెప్పారు.

NSD

## REV AMIT SHAH-BSF:

గత ఆరు దశాబ్దాలుగా మనదేశంలో సరిహద్దు భద్రతలో మొదటి వరసను పటిష్టం చేసేందుకు సరిహద్దు భద్రత దళం ఎంతగానో కృషి చేస్తుందని , ధైర్యం సాహసం త్యాగం ప్రాతిపదికలుగా ఈ పని జరుగుతుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు . ఈరోజు జోద్పూర్ లో సరిహద్దు భద్రతా దళం వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా మాట్లాడుతూ అమిత్ షా ... 1965 నుంచి తూర్పు, పశ్చిమ సరిహద్దులను పదిలం చేయడంలో బిఎస్ఎఫ్ ఎంతగానో కృషి చేసిందని చెప్పారు. సరిహద్దు భద్రతతో పాటు చొరబాటును నివారించడం నకిలీ నోట్లను చలామణిలోకి తీసుకువచ్చే సమస్య , వామపక్ష తీవ్రవాద సమస్యలను కూడా ఎదుర్కోవడంలో బిఎస్ఎఫ్ ఎంతగానో తోడ్పడిందని ఆయన అన్నారు . సరిహద్దు భద్రత దళం లేనిదే మన దేశంలో

పెరుగుతున్న భద్రత అవసరాలను తీర్చడం అసాధ్యమని , అందువల్ల 25 పెట్టాలి అన్నతో ప్రారంభమైన బిఎస్ఎఫ్ ను నిరంతరం విస్తరిస్తున్నామని హోం మంత్రి చెప్పారు. మన దేశ భద్రతకు సంబంధించిన విధానం అనే దశబ్దాల పాటు అనిర్వచనీయంగా అస్పష్టంగా ఉందని మోదీ ప్రభుత్వం మునుపేన్నడు లేని స్థాయిలో సరిహద్దు భద్రతకు స్పష్టత తీసుకువచ్చిందని చెప్పారు. ప్రధానమంత్రి నేతృత్వంలో మన దేశ భద్రత పరిస్థితిలో చెప్పుకోదగ్గ మార్పు వచ్చిందని, సరిహద్దు వద్ద మౌలిక సదుపాయాలను పటిష్ట పరిచి ప్రతి ఏడది బడ్జెట్లో కేటాయింపులను పెంచామని అమిత్ షా చెప్పారు. సరిహద్దు ప్రాంతాల్లో ఉన్న గ్రామాలకు వైబ్రెట్ విలేజ్ పథకం ప్రారంభించడం ద్వారా సరిహద్దు గ్రామాల పౌరులకు గౌరవం , ఉపాధి , మౌలిక సదుపాయాలు , భద్రతా లభించేలా చూస్తున్నామని ప్రయోగ ప్రాతిపదికన 3000 గ్రామాల్లో ఈ పథకాన్ని ప్రారంభించామని ఆయన చెప్పారు. అంతకుముందు బిఎస్ఎఫ్ కవాతును తిలకించిన కేంద్ర హోం మంత్రి జవాన్లకు శౌర్య పురస్కారాలు పోలీస్ సేవ పథకాలు ప్రధానం చేస్తారు.

NSD

**PM-ASHTALAKSHMI MAHOTSAV:**

ఈశాన్య రాష్ట్రాల్లో మెరుగైన కనెక్టివిటీ డిజిటల్ సమానత్వం మౌలిక సదుపాయాల్లో పెట్టుబడి ద్వారా పెరుగుదల సాధిస్తున్నామని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చెప్పారు. వికసిత్ భారత్ దర్శనికతకు కీలకమైన ఈశాన్య ప్రాంతం అనే శీర్షికన కేంద్ర మంత్రి జ్యోతిరాధిత్య సింధియా రాసిన పత్రిక వ్యాసం గురించి ఈరోజు ఎక్స్ వేదికగా స్పందిస్తూ ప్రధానమంత్రి ... అష్టలక్ష్మి మహోత్సవం గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈశాన్య ప్రాంతాల్లో జోలి పర్యాటక అవకాశాలు సంప్రదాయ హస్తకళల గురించి చెప్తూ ఆయన మూడు రోజుల అష్టలక్ష్మి మహోత్సవం వీటికి ఒక వేదిక కల్పిస్తోందని , 250 మంది వృత్తి కళాకారులు తమ చేనేతలు వ్యవసాయ ఉద్యాన ఉత్పత్తులు హస్తకళలను ప్రదర్శిస్తున్నారని మోడీ తెలియజేశారు.

NSD

**ASSEMBLY:**

తెలంగాణ శాసనసభ, శాసన మండలి శీతాకాల సమావేశాలు రేపు ప్రారంభమవుతాయి. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తైన తరుణంలోనే ఈ సమావేశాలు జరుగుతున్నాయి. ఈ సమావేశాల సందర్భంగా ప్రభుత్వం వివిధ కీలక నిర్ణయాలను తీసుకునే అవకాశం ఉంది, కొత్త ఆర్వోఆర్ బిల్లుతో సహా వివిధ నూతన బిల్లులను ప్రవేశపెడతారని భావిస్తున్నారు. భూ రికార్డులకు సంబంధించి ప్రస్తుతం ఉన్న ధరణి పోర్టల్ స్థానంలో భూమాత పోర్టల్ ప్రారంభించేందుకు కొత్త ఆర్వోఆర్ బిల్లు వీలు కల్పిస్తుంది. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం తొలగించిన గ్రామ రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరించేందుకు కూడా కొత్త బిల్లు అవకాశం ఏర్పరుస్తుంది. పంచాయితీ రాజ్ చట్టానికి మరో రెండు సవరణ బిల్లులను కూడా ప్రభుత్వం ప్రతిపాదించే అవకాశం ఉంది. హైడ్రా కు సంబంధించి ప్రస్తుతం ఉన్న ఆర్డినెన్స్ ల స్థానంలో మూడు కొత్త బిల్లులను ప్రవేశపెడతారని భావిస్తున్నారు.
DESK

**KARNATAKA LEGISLATURE WINTER SESSION:**

కర్ణాటక శాసనసభ శీతాకాల సమావేశాలు కూడా రేపు ప్రారంభమవుతాయి . 10 రోజుల ఈ సమావేశాలను బెలగావి లోని సువర్ణ సౌతాఫ్ నిర్వహిస్తారు . ఈరోజు ఈ విషయం తెలియజేస్తూ శాసనసభ స్పీకర్ యుటి ఖాదర్ 3 వేల ప్రశ్నలు, 205 సావధాన తీర్మానాలు, మూడు ప్రైవేటు మెంబర్ బిల్లులను ఇంతవరకు అందుకున్నట్లు తెలియజేశారు . బెలగావి కాంగ్రెస్ సదస్సు జరిగి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సువర్ణ సౌధాలు ఒక ఛాయ చిత్ర ప్రదర్శన ఏర్పాటు చేశారని , మహాత్మా గాంధీ ఈ కాంగ్రెస్ సభకు అధ్యక్షత వహించారని ఆయన తెలియజేశారు. ప్రతిపక్ష బిజెపి జనత సెక్యులర్ సభ్యులు అనేక వివాదాస్పద అంశాలను ప్రస్తావించేందుకు సిద్ధం అవుతుండడంతో కర్ణాటక శాసనసభ సమావేశాల్లో అల్లకల్లోల పరిస్థితి నెలకొంటుందని భావిస్తున్నారు.
NSD

**MAHA LEGISLATURE SPECIAL SESSION:**

మహారాష్ట్ర శాసనసభ ప్రత్యేక సమావేశాల రెండవ రోజున ప్రోటెం స్పీకర్ కాళిదాస్ కొలంబకర్ మిగిలిన శాసనసభ్యుల చేత ప్రమాణ స్వకారం చేయించారు . మహారాష్ట్ర బిజెపి అధ్యక్షుడు చంద్రశేఖర్ భావన్కులే ఈరోజు ప్రమాణం చేసిన వారిలో ఉండగా , ప్రమాణ స్వీకారోత్సవాన్ని బహిష్కరించిన కాంగ్రెస్ సభ్యులు ఈరోజు తమ ప్రమాణం చేశారు. ఇదిలా ఉండగా బిజెపి నాయకుడు రాహుల్ నార్వేకర్ స్పీకర్ పదవికి తన నామినేషన్ దాఖలు చేశారు. ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ , ఉప ముఖ్యమంత్రి ఏక్ నాథ్ షిండే , అజిత్ పవర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మహా వికాస్ అగాడి ప్రతిపక్ష కూటమి నుంచి ఎవరు నామినేషన్ వేయకపోవడంతో నార్వేకర్ ఎన్నిక ఏకగ్రీవంగా జరుగుతుందని రేపు సభలో ఇందుకు సంబంధించిన ప్రకటన వెలుబడుతుందని భావిస్తున్నారు.

NSD

**REV. FARMERS PROTEST- PUNJAB**:

పంజాబ్ లో నిరసన ప్రదర్శన జరుపుతున్న రైతులు ఈరోజు ఢిల్లీకి తలపెట్టిన తమ పాదయాత్రను విరమించుకున్నారు. భవిష్య కార్యాచరణ గురించి రైతు నాయకులు చర్చించి ప్రకటిస్తారని ఆకాశవాణి జలంధర్ విలేఖరి తెలియజేస్తున్నారు. ఈ మధ్యన కొంత మంది రైతులు ఢిల్లీ వైపుగా పాదయాత్ర ప్రారంభించినప్పటికీ హర్యానా పోలీసులు శంభూ సరిహద్దు వద్ద వారిని ఆపి వేశారని ఢిల్లీకి వెళ్లేందుకు వారికి అనుమతి లేదని తెలుస్తోంది.

NSD

**KRISHNAVENI SANGEETA FESTIVAL**:

కృష్ణవేణి సంగీత నీరాజనం ఉత్సవం విజయవాడలోని శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానంలో ఈరోజు మూడో రోజు కొనసాగింది స్థానిక కళాకారులు భక్తి గీతాలు ఆలపించడంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక సంగీత శోభతో కళకళలాడింది. ఆలియ అధికారులు ప్రధాన అర్చకులు కళాకారులను ఈ సందర్భంగా సత్కరించారు . ప్రముఖ కర్ణాటక సంగీత విద్వాంసులు తుమ్మలపల్లి క్షేత్ర ఎక్కడ క్షేత్రంలో తమ ప్రదర్శనలు కొనసాగిస్తున్నారు . కేంద్ర పర్యాటక

మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ఉత్సవం సంగీత పర్యాటకంలో భాగంగా జరుగుతుంది.

NSD

**CRICKET:**

బార్డర్ గవాస్కర్ ట్రోఫీ కోసం జరుగుతున్న టెస్ట్ సిరీస్ లో రెండో మ్యాచ్ లో ఆస్ట్రేలియా భారత్ ను 10 వికెట్ల తేడాతో ఓడించింది. మొదటి టెస్ట్ మ్యాచ్ లో భారత్ గెలవడంతో అయిదు మ్యాచ్ ళ సిరీస్ ను ఆస్ట్రేలియా 1-1 సమం చేసింది. పురుషుల ఆసియా కప్ అండర్ -19 క్రికెట్ ఫైనల్లో బంగ్లాదేశ్, భారత్ ను ఓడించి కప్పు గెలుచుకుంది.

NSD

**EVE. JAISHANKAR-MANAMA DIALOGUE:**

External Affairs Minister Dr. S. Jaishankar presented India's comprehensive strategy for West Asia at the Manama Dialogue, emphasizing the region's critical importance to India's economic and strategic interests. Speaking at the concluding plenary session of the Dialogue, Dr Jaishankar highlighted that India conducts annual trade worth 170-180 billion dollars with the Gulf Cooperation Council (GCC), Iran, and Iraq, while trade with Mediterranean nations amounts to 80-90 billion dollars. Dr Jaishankar said, with a diaspora of 10 million Indians in the Gulf region and half a million in Mediterranean countries, the human connection forms a vital bridge between India and West Asia, contributing significantly to bilateral relationships and economic growth. In his address, Jaishankar emphasized the region's pivotal role in India's future energy security, particularly in emerging sectors like green hydrogen and green ammonia. He noted that beyond traditional energy resources, the region is crucial for India's agricultural sector through fertilizer imports and is emerging as a key partner in technology and investment collaboration. The Minister outlined India's active role in regional maritime security, maintaining a naval presence in strategic waters and participating in international security initiatives. He highlighted India's collaboration with the Combined Maritime Forces based in Bahrain, along with regular bilateral naval exercises with regional partners. A significant focus of the address was the India-Middle East-Europe Economic Corridor (IMEC), announced at the recent G20